1St Year
Happy Work Anniversary.

షణ్ముఖ
SHANMUKHAVELUGU
RNI : APTEL / 2023 / 89152
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers
THE POWER OF RK PEN

సంపుటి : 03 సంచిక : 155
శుక్రవారం 12 జూన్ 2026 పేజీలు 8 వెల : రూ.3

Printed by Ongole. Published From Ongle, Nellore, Guntur, Markapur, Bapatla.

- అతి పెద్ద సమూహాన్ని అవమానించారు
- మేమొచ్చాక ఆ విష వలయం నుంచి బయటపడేశాం
- 12 ఏళ్లలో దేశాన్ని ఎంతో ముందుకు తీసుకెళ్లాం
- ప్రజలే దేవుడి ప్రతినిధులు
- వారు సుస్థిరత అవసరాన్ని గుర్తించారు
- ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగడానికి రాష్ట్రాలు పోటీ పడాలి
- ఎన్డీయే భేటీలో ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టీకరణ



# కాంగ్రెస్ వైఫల్యానికి 'హిందూ ముద్ర'

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూన్ 11)

కాంగ్రెస్ హయాంలోని మందకొడి వృద్ధి రేటును మోసపూరితంగా అతి పెద్ద సమూహమైన హిందువులపై రుద్దే ప్రయత్నం జరిగిందని, దానిని హిందూ వృద్ధి రేటుగా అభివర్ణిస్తూ వారిని అవమానించే కుట్ర జరిగిందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆక్షేపించారు. వాస్తవానికి అది కాంగ్రెస్ వృద్ధి రేటేనని స్పష్టం చేశారు. తామొచ్చాక కాంగ్రెస్ విష వలయం నుంచి ప్రజలను బయటపడేశామని పేర్కొన్నారు. దేశ ప్రజలు రాజకీయ సుస్థిరత అవసరాన్ని గుర్తించారని, ఆ కారణంగానే తమ ప్రభుత్వం సంక్షోభ సమయాల్లోనూ అభివృద్ధిని పరుగులు పెట్టించిందని, 7.7శాతం వృద్ధి రేటు సాధించగలిగిందని, 12 ఏళ్లలో దేశాన్ని ఎంతో అభివృద్ధి చేయగలిగిందని, వచ్చే దశాబ్దంలో మరిన్ని ఫలితాల సాధన దిశగా పని చేయాల్సి ఉందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు.

2లో





## ఏపీలో పేద విద్యార్థులకు గుడ్ న్యూస్.. విదేశీ విద్యా పథకం

ఈ ఏడాది నుంచే అమలు, అన్ని వర్గాలకూ వర్తింపు

ఎస్సీలతో పాటు బీపీఎల్ పరిధిలోని అన్ని వర్గాలకు అవకాశం

గత ప్రభుత్వం కంటే ఎక్కువ మందికి లబ్ధి చేకూరుస్తామన్న మంత్రి డోలా

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూన్ 11)

ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పేద విద్యార్థులు విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచే 'విదేశీ విద్యా పథకాన్ని' అమలు చేయనున్నట్లు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి ప్రకటించారు. ఈ పథకం ద్వారా కేవలం ఎస్సీ సామాజిక వర్గానికే కాకుండా, దారిద్ర్య రేఖకు దిగువన (బీపీఎల్) ఉన్న అన్ని వర్గాల విద్యార్థులకు లబ్ధి చేకూరుస్తామని ఆయన స్పష్టం చేశారు. మిగతా 2లో



## హర్మూజ్ జలసంధిలో అమెరికా రహస్య ఆపరేషన్.. బయటపెట్టిన ట్రంప్

100 మిలియన్ బ్యారెల్ల చమురు తరలించామన్న ట్రంప్

200కు పైగా వాణిజ్య నౌకలకు భద్రత కల్పించినట్లు ప్రకటన

ఇరాన్‌కు ఈ విషయం ఇప్పుడే తెలిసిందన్న అమెరికా అధ్యక్షుడు

చమురు ధరలు పెరగకుండా ఈ ఆపరేషన్ దోహదపడిందని వెల్లడి

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, జూన్ 11)

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఒక సంచలన విషయాన్ని వెల్లడించారు. ఇరాన్‌తో తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ, వ్యూహాత్మకంగా కీలకమైన హర్మూజ్ జలసంధిలో తమ సైన్యం ఓ రహస్య ఆపరేషన్ నిర్వహించిందని ప్రకటించారు. గత నెలలో జరిగిన ఈ ఆపరేషన్‌లో భాగంగా 100 మిలియన్ బ్యారెళ్లకు పైగా చమురును సురక్షితంగా తరలించామని, ఈ విషయం ఇరాన్‌కు ఇప్పుడే తెలిసిందని ఆయన పేర్కొన్నారు. ఈ చర్యతో అంతర్జాతీయ మార్కెట్లో చమురు సరఫరాకు అంతరాయం కలగకుండా చూశామని తెలిపారు.బుధవారం ఓవల్ ఆఫీసులో మాట్లాడిన ట్రంప్, ఆ తర్వాత తన 'ట్రూత్ సోషల్' ప్లాట్‌ఫామ్‌లో మరిన్ని వివరాలు పంచుకున్నారు. మిగతా 2లో

## లక్షలాది మంది జీవితాలతో ఆడుకున్నారు.. డీఎస్సీ స్కామ్‌పై సీబీఐ దర్యాప్తు జరిపించాలి: వైఎస్ జగన్

- మెగా డీఎస్సీలో భారీ కుంభకోణం జరిగిందన్న వైఎస్ జగన్
- నియామక ప్రక్రియపై సీబీఐతో విచారణ జరిపించాలని డిమాండ్
- స్పోర్ట్స్ కోటాలో అక్రమాలకు పాల్పడి తమవారికి ఉద్యోగాలిచ్చారని ఆరోపణ
- చంద్రబాబు, లోకేశ్‌లే ముద్దాయిలు కాబట్టి న్యాయం జరగదని వ్యాఖ్య



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూన్ 11)

ఏపీ మెగా డీఎస్సీ పరీక్ష, నియామకాల ప్రక్రియలో పెద్ద ఎత్తున అవకతవకలు జరిగాయని, దీనిపై సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ)తో విచారణ జరిపించాలని వైసీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్ డిమాండ్ చేశారు. నేడు ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, డీఎస్సీకి సంబంధించి వెలుగులోకి వస్తున్న వాస్తవాలు అత్యంత దిగ్భ్రాంతికరంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వం కుంభకోణాలతో లక్షలాది మంది అభ్యర్థుల నమ్మకాన్ని వమ్ము చేసిందని, ప్రతిభావంతులైన నిరుద్యోగుల జీవితాలను తీవ్రంగా దెబ్బతీసిందని జగన్ ఆరోపించారు. ఇంతటి దారుణమైన నియామక ప్రక్రియను ఎక్కడా చూడలేదని అన్నారు. మిగతా 2లో



## దమ్ముంటే 12 వైఫల్యాలపై జవాబివ్వండి.. బీజేపీపై వైఎస్ షర్మిల ఫైర్

రాజ్యసభ సీటు అంశంపై బీజేపీ అనవసరంగా స్పందిస్తోందని విమర్శ

కేంద్ర ప్రభుత్వ 12 వైఫల్యాలపై సమాధానం చెప్పే దమ్ము బీజేపీకి ఉందా అని ప్రశ్న

ధరల పెరుగుదల, నిరుద్యోగం, మహిళల భద్రతపై కేంద్రాన్ని నిలదీత

లక్షల కోట్ల అప్పులపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూన్ 11)

కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీపై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు. రాజ్యసభ సీటు గురించి బీజేపీ నేతలు చేస్తున్న విమర్శ లను తిప్పికొడుతూ, కేంద్ర ప్రభుత్వ 12 ఏళ్ల వైఫల్యాలపై సమా ధానం చెప్పే దమ్ముందా అని సవాల్ విసిరారు. ఈ మేరకు ఆమె గురు వారం ఒక ప్రకటన విడుదల చేశారు.రాజ్యసభ సీటు అనేది మాట ఇచ్చిన వారికి, తీసుకున్న వారికి సంబంధించిన వ్యక్తిగత విషయ మని, మధ్యలో బీజేపీ నేతల అసహనం, అతి స్పందన ఎందుకని షర్మిల ప్రశ్నించారు. తాము ప్రజా సమస్యలపై, 2లో

## రాజకీయ ప్రయోజనాల కోసమే భాజపాపై ప్రతిపక్షాల విమర్శలు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూన్ 11)

గతంలో ఎస్ఐఆర్ నిర్వహించినప్పుడు భాజపా మద్దతిచ్చిందని, ఇప్పుడు మాత్రం రాజకీయ ప్రయోజనాల కోసం ప్రతిపక్షాలు భాజపాపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాయని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు విమర్శించారు. సిద్దిపేట జిల్లా కుకునూర్‌పల్లి మండలం మాత్‌పల్లిలో నిర్వహిస్తున్న భాజపా జిల్లా స్థాయి శిక్షణ తరగతుల్లో రామచందర్‌రావు పాల్గొని మాట్లాడారు. కేరళ, కర్ణాటక, తెలంగాణ సహా పలు రాష్ట్రాల్లో ఎస్ఐఆర్ ప్రక్రియ కొనసాగుతోందన్నారు. ఓటు హక్కు ఉన్న ప్రాంతంలోనే ఓటు వినియోగించేందుకు వీలు కల్పించడమే ఎస్ఐఆర్ ప్రధాన మిగతా 2లో

## నిరుద్యోగం, పేపర్ లీక్‌లపై కాంగ్రెస్ పోరుబాట.. నెలాఖరు నుంచి దేశవ్యాప్త ఆందోళనలు

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూన్ 11)

నిరుద్యోగం, పేపర్ లీక్‌లు, ధరల పెరుగుదల వంటి అంశాలపై కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయాలని కాంగ్రెస్ నిర్ణయించింది. ఈ నెలాఖరు నుంచి దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టనున్నట్లు ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి కే.సి. వేణుగోపాల్ ప్రకటించారు.




2

- ఈ నెలాఖరు నుంచి కాంగ్రెస్ ఆందోళనలు
- నిరుద్యోగం, పేపర్ లీక్‌లే ప్రధాన అస్త్రం
- ధరల పెరుగుదల పట్ల కేంద్రంపై విమర్శలు
- ఉద్యమం 2-3 నెలలు కొనసాగే అవకాశం
- మీనాక్షి అంశంపైనా పోరాటానికి నిర్ణయం

# కాంగ్రెస్ వైఫల్యానికి 'హిందూ ముద్ర'

'రాష్ట్రాల మధ్య ఆరోగ్యకర పోటీ జరగాల్సిన సమయం ఆసన్నమైంది. ఏ రాష్ట్రం అందరి కంటే ముందు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుంది.. ఏ నగరం అతి పెద్ద ఇన్నోవేషన్ కేంద్రంగా తయారవుతుంది.. ఏ రంగం ఉద్యోగాల కల్పనలో ముందుంటుందన్న పోటీ నెలకొనాలి. ఇలాంటి పోటీతోనే దేశ ప్రగతి సాధ్యమవుతుంది. ప్రతి పల్లె, పట్టణం, రాష్ట్రాన్ని ప్రగతి పరుగులో మనం జోడించాలి. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధిలో పోటీ పడటాన్ని జాతి సంస్కృతిగా మార్చుకోవాలి' అని పిలుపునిచ్చారు. ఎన్డీయే ప్రభుత్వానికి 12 ఏళ్లు పూర్తయిన నేపథ్యం.. ఎన్నికైన ప్రధానుల్లో అత్యధిక కాలం నిరాటంకంగా పాలించిన నేతగా మోదీ రికార్డు సృష్టించిన సందర్భంగా బుధవారం దిల్లీలో జరిగిన ఎన్డీయే సమావేశంలో ఆయన ప్రసంగించారు. భారత్ మండపంలో జరిగిన ఈ సమావేశంలో అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్‌సహా పలువురు కేంద్ర మంత్రులు, చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్‌సహా ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉప ముఖ్యమంత్రులు, ఎన్డీయే కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు. గత పుష్కర కాలంలో తమ ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రధాని మోదీ ఈ సందర్భంగా వివరించారు. ఈ విజయాల్లో ఎన్డీయే భాగస్వాములందరికీ సమాన వాటా ఉందని పేర్కొన్నారు. అందుకే ఈ విజయాలను భాజపాతోపాటు ఎన్డీయే కూటమి పార్టీల కార్యకర్తలందరికీ అంకితమిస్తున్నానని చెప్పారు. దిల్లీలో బుధవారం ప్రధానిగా 12 ఏళ్లు పూర్తి చేసుకున్న నరేంద్ర మోదీతో మంత్రిమండలి సభ్యులు, భాజపా, ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉపముఖ్యమంత్రులు, ఎన్డీయే నాయకులు

"భారత ప్రజల వివేకం ఎప్పుడూ అద్భుతంగా ఉంటుంది. వారు దేవుడి ప్రతినిధులని నేను భావిస్తా. జాతీయ స్థాయిలో రాజకీయ సుస్థిరత మహత్యాన్ని వారు అర్థం చేసుకోవడంవల్లే 2014లో ఎన్డీయేకి అనుకూలంగా బలమైన తీర్పు ఇచ్చారు. 2014కు ముందు అస్థిరత రాజ్యమేలేది. ఇప్పుడు ప్రజలు సుస్థిర సర్కారు పని తీరును చూస్తున్నారు. సరైన నీతి, నియమంతో ప్రభుత్వం నడిస్తే అభివృద్ధి ఎంత వేగంగా జరుగుతుందన్న విషయాన్ని ప్రజలు ఈ పుష్కర కాలంలో చూశారు. 25 కోట్ల మందికిపైగా ప్రజలు పేదరికం నుంచి బయటపడటం సరైన దిశ, దశలో నడుస్తున్నామన్న విషయాన్ని స్పష్టం చేస్తోంది. నిన్న పేదలుగా ఉన్నవారు ఇప్పుడు సరికొత్త మధ్య తరగతిగా అవతరించారు. ఇక వారినెప్పుడూ వెనక్కి పోనివ్వకూడదు. అందుకోసం ప్రభుత్వం నిరంతరం పని చేయాలి. వికసిత్ భారత్ లక్ష్యం ఒక వ్యక్తికో, పార్టీకో పరిమితమైంది కాదు. అది 140 కోట్ల మంది భారతీయుల కల. 12 ఏళ్లలో ఎన్డీయే సాధించిన పెద్ద విజయం.. కాంగ్రెస్ కుటిల విష వలయం నుంచి ప్రజలకు విముక్తి కల్పించడమే. అప్పటి నత్తనడక అభివృద్ధికి అతి తెలివితో హిందూ గ్రోత్‌రేట్ అని నామకరణం చేసింది. తాను వైఫల్యాల నుంచి తప్పించుకుని కళంకాన్ని సమాజంలో అతి పెద్ద సమూహమైన హిందువులపై రుద్దేసింది. కాంగ్రెస్ హయాంలో పాలన, నీతి, నియమం అన్నవే ఉండేవి కావు. వాజ్‌పేయీ నేతృత్వంలో తొలిసారి ఏర్పాటైన ఎన్డీయే హయాంలో దేశం వేగంగా అభివృద్ధి చెందింది. కానీ దురదృష్టవశాత్తూ 2004లో దేశం మరోసారి కాంగ్రెస్ కోరల్లో చిక్కుకుంది. ఆ పదేళ్లలో వేల కోట్ల రూపాయల కుంభకోణాలు జరిగాయి. 2014లో ఎన్డీయే ప్రభుత్వం వచ్చిన తర్వాత మళ్లీ దేశ భాగ్యరేఖ మారింది. 2014–24 మధ్య నాటి ప్రగతి లెక్కలు కేవలం గణాంకాలకు పరిమితం కాదు. అది భారత్ విజయగాథ. ప్రభుత్వం సుస్థిరంగా ఉంటే ఎలాంటి ఫలితాలు ఉంటాయో చూపించాం. కరోనా సమయంలో ప్రపంచ దేశాలు హాహాకారాలు చేస్తే మనం నిబ్బరంగా దాన్ని అధిగమించాం. ఇప్పుడు పెద్ద పెద్ద ఆర్థిక వ్యవస్థలు చెమటలు కక్కుతుంటే మనం 7.7% వృద్ధి రేటు సాధించాం.

**మధ్య తరగతి కలలను నెరవేర్చాం**

మధ్య తరగతి ప్రజల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చడానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోంది. 2014కు ముందు విభిన్న చట్టాల కోరల్లో ఇరుక్కుపోయిన మధ్య తరగతి ప్రజలకు వాటి నుంచి విముక్తి కల్పించాం. చేతకాని ప్రభుత్వాల కారణంగా ఇదివరకు సామాన్యుడి జీవనం సవాలుగా ఉండేది. మేం వారి కష్టాలను తీర్చేందుకు 12 లక్షల ఆదాయం వరకూ పన్ను లేకుండా చేశాం. మౌలిక వసతులతో వారి జీవితాన్ని సౌకర్యవంతంగా మార్చాం. ఉచిత వైద్యం అందించడానికి ఆరోగ్య బీమా తెచ్చాం. మనకు పార్టీ కంటే దేశమే గొప్ప. దేశమే ముందు.. అనే నినాదంతో పని చేస్తే ఏ నిర్ణయమైనా కఠినం అనిపించదు. ఇది వరకు దేశంలో ఉగ్రవాదుల దాడులు జరిగితే భయపడి ఊరికే కూర్చునేవారు. కానీ మేం సర్జికల్, ఎయిర్ స్ట్రైక్‌లు, ఆపరేషన్ సిందూర్ నిర్వహించి ఉగ్రవాదుల వెన్ను విరిచాం.

దేశ హితం కోసం తీసుకునే పెద్ద నిర్ణయాల పరంపరను ఇంకా వేగంగా కొనసాగిస్తాం. గత 12 ఏళ్లలో సాధించిన వృద్ధిని బెంచ్‌మార్క్‌గా చేసుకుని మన వేగాన్ని మరింత పెంచాలి. ఈ సువర్ణావకాశాన్ని మనం చేజార్చుకోకూడదు. ప్రపంచంతో సమానంగా కాకుండా అందరికంటే ఒక అడుగు ముందుండాలి. రాబోయే రోజుల్లో ఎన్నో మార్పులు రాబోతున్నాయి. ప్రతి మార్పు నుంచి మనం లబ్ధి పొందాలి. అణు ఇంధన లక్ష్యాన్ని వేగంగా చేరుకోవాలి. గ్లోబల్ గ్రీన్ ఎనర్జీ మ్యాప్‌లో ప్రముఖంగా నిలవాలి. పౌర విమానాలను భారత్ తయారు చేసే రోజులు ఎంతో దూరంలో లేవు. రాబోయే రోజుల్లో ఒలింపిక్స్‌కు తయారీ కావడం మన ఆకాంక్షలకు ప్రతిబింబం. ఎందులోనూ చిన్నగా ఆలోచించకూడదు. ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకుని వాటిని చేరుకోవడానికి పూర్తి స్థాయి శక్తి ఉపయోగించాలి. ఈ 12 ఏళ్లలో ఎప్పుడు ఏ సహకారం కోరినా దేశ ప్రజలు సంపూర్ణంగా అందిస్తూ వస్తున్నారు. నాపై విశ్వాసం కనబరిచిన మీ అందరికీ అంతఃకరణ పూర్వకంగా ధన్యవాదాలు. ప్రజలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నా. వారి ఆశీర్వాదం నాకు శక్తి, ప్రేరణ, ప్రోత్సాహం ఇచ్చాయి. సరికొత్త విశ్వాసంతో ప్రతి సంకల్పాన్ని నెరవేర్చుకోవడానికి కలిసి నడుద్దాం" అని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు.

**సుపరిపాలనే అతి పెద్ద పరీక్ష..**

తన 12 ఏళ్ల పాలనపై మోదీ ఎక్స్ వేదికగా ఆసక్తికర పోస్టు పెట్టారు. "ప్రజా సేవ అనేది సుపరిపాలనకు అతి పెద్ద పరీక్ష. వినయం, అంకిత భావం, కర్తవ్య దీక్షతో అవిశ్రాంతంగా పని చేసే వ్యక్తి మాత్రమే ప్రజల విశ్వాసాన్ని పొందగలడు" అని పేర్కొన్నారు.

**శభాష్... మోదీజీ! :** ప్రధాని మోదీని ప్రశంసిస్తూ కేంద్ర క్యాబినెట్ ఏకగ్రీవంగా తీర్మానాన్ని

## మొదటి పేజీ తరువాయి

ఆమోదించింది. ప్రజాస్వామ్య చరిత్రలో చరిత్రాత్మక మైలురాయికి ఆయన చేరుకున్నారని ప్రశంసించింది. ప్రధాని మోదీ అధ్యక్షతన బుధవారం క్యాబినెట్ సమావేశం ప్రారంభం కాగానే మంత్రులంతా లేచి నిల్చుని చప్పట్లతో ఆయనను అభినందించారు. ఆయన వికసిత్ భారత్ లక్ష్యానికి మద్దతుగా ఉంటామని తీర్మానంలో క్యాబినెట్ పేర్కొంది. ప్రధాని మోదీకి అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ఐరోపా కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాండర్ లెయెన్, ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ శుభాకాంక్షలు తెలిపారు.

# ఏపీలో పేద విద్యార్థులకు గుడ్ న్యూస్.. విదేశీ విద్యా పథకం

అమరావతిలోని సచివాలయంలో నిన్న మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి మీడియాతో మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన లోపాలను సరిదిద్ది, గరిష్ఠ సంఖ్యలో విద్యార్థులకు మేలు జరిగేలా ఈ పథకాన్ని అత్యంత పారదర్శకంగా రూపొందిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. టీడీపీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వ సంక్షేమ, విద్యా విధానాలకు అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. గతంలో అమలులో ఉన్న 'అంబేడ్కర్ ఓవర్సీస్ విద్యానిధి' తరహాలోనే ఈ పథకాన్ని పునరుద్ధరించి, మరింత విస్తృతంగా అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.

ఈ సందర్భంగా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చేపట్టనున్న పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను కూడా మంత్రి వివరించారు. ఎస్సీ సబ్–ప్లాన్ నిధులతో ఎస్సీ కాలనీలలో సిమెంట్ రోడ్ల నిర్మాణం, విద్యార్థుల భద్రత దృష్ట్యా 989 హాస్టళ్లలో ఏఐ (ఊ×) ఆధారిత సీసీటీవీ కెమెరాల ఏర్పాటు, నూతన వృద్ధాశ్రమాల నిర్మాణం వంటి చర్యలు చేపడతామన్నారు. అలాగే, ఎస్సీ అభ్యర్థులకు ఉచితంగా డీఎస్సీ కోచింగ్ అందిస్తామని, గత ప్రభుత్వం నిలిపివేసిన అన్ని సంక్షేమ పథకాలను తిరిగి ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. విదేశీ విద్యా పథకానికి సంబంధించిన నిధుల కేటాయింపు, అర్హత ప్రమాణాలు, దరఖాస్తు ప్రక్రియ తదితర పూర్తి వివరాలను ప్రభుత్వం త్వరలోనే అధికారికంగా ప్రకటించనుంది.

# హార్మూజ్ జలసంధిలో అమెరికా రహస్య ఆపరేషన్.. బయటపెట్టిన ట్రంప్

"గత నెలలో హార్మూజ్ జలసంధి గుండా ఆయిల్ ట్యాంకర్లు, ఇతర వాణిజ్య నౌకలు ప్రయాణించేందుకు సహకరించాలని మన గొప్ప యూఎస్ సైన్యాన్ని నేను ఆదేశించాను. ఈ ప్రయత్నం ఫలితంగా 100 మిలియన్ బ్యారెళ్లకు పైగా చమురు జలసంధిని దాటి బహిరంగ మార్కెట్‌లోకి చేరిందని ప్రకటించడానికి నేను సంతోషిస్తున్నాను. 200కు పైగా వాణిజ్య నౌకలు సురక్షితంగా ప్రయాణించాయి" అని ట్రంప్ తన పోస్టులో పేర్కొన్నారు.

ఈ ఆపరేషన్ కారణంగానే అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరలు (ప్రస్తుతం బ్యారెల్‌కు 85–90 డాలర్లు) భారీగా పెరగకుండా నిలకడగా ఉన్నాయని ట్రంప్ తెలిపారు. ఇరాన్ ఆంక్షల కారణంగా చమురు సరఫరాకు ఆటంకం కలగకుండా ఈ చర్యలు తీసుకున్నామని, మిషన్‌కు ప్రమాదం కలగకూడదనే ఉద్దేశంతోనే ఈ విషయాన్ని ఇప్పటివరకు గోప్యంగా ఉంచామని ఆయన వివరించారు. ఇరాన్, ఒమన్ మధ్య ఉన్న హార్మూజ్ జలసంధి ప్రపంచ ఇంధన సరఫరాకు అత్యంత కీలకమైనది. ప్రపంచవ్యాప్తంగా సముద్ర మార్గంలో రవాణా అయ్యే చమురు, గ్యాస్‌లో దాదాపు 20 శాతం ఈ జలసంధి గుండానే వెళ్తుంది.

అమెరికా, ఇజ్రాయెల్ సైనిక చర్యలకు ప్రతిస్పందనగా ఇరాన్ తీసుకుంటున్న చర్యలతో ఈ ప్రాంతంలో నౌకాయానం తీవ్రంగా దెబ్బతింది. ఇటీవలే జలసంధిపై అమెరికాకు చెందిన అపాచీ హెలికాప్టర్‌ను కూల్చివేయడంతో ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. దీనికి ప్రతిగా అమెరికా కూడా ఇరాన్ లక్ష్యాలపై దాడులు చేసింది. శాంతి ఒప్పందం కుదరకపోతే ఇరాన్‌పై మరింత కఠిన చర్యలు తప్పవని ట్రంప్ హెచ్చరిస్తూనే, దౌత్యపరమైన ప్రయత్నాలు కూడా జరుగుతున్నాయని తెలిపారు.

అయితే, ట్రంప్ దీనిని 'రహస్య ఆపరేషన్' అని చెబుతున్నప్పటికీ, ఇది పూర్తిగా కొత్త విషయం కాదని ఓ సీనియర్ సైనిక అధికారి 'న్యూయార్క్ టైమ్స్'తో మాట్లాడుతూ సూచించారు. గతంలో ప్రకటించిన విధంగానే వాణిజ్య నౌకలకు మార్గనిర్దేశం చేసే ప్రయత్నానికి సంబంధించిందేనని ఆయన అభిప్రాయపడ్డారు. మరోవైపు ఇరాన్ చమురును తరలించే కార్యకలాపాల గురించి తనకు తెలియదని అమెరికా ఇంధన కార్యదర్శి క్రిస్ రైట్ చెప్పినట్లు కథనాలు రావడం గమనార్హం. ట్రంప్ ప్రకటనపై ఇరాన్ అధికారులు తక్షణమే స్పందించలేదు. ఈ ప్రాంతంలో ప్రస్తుతం ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి.

# దమ్ముంటే 12 వైఫల్యాలపై జవాబివ్వండి.. బీజేపీపై వైఎస్ షర్మిల ఫైర్

ప్రభుత్వ వైఫల్యాలపై నిలదీస్తుంటే, సమాధానం చెప్పలేక అర్థం పర్థం లేని అంశాలను తెరపైకి తెచ్చి బీజేపీ తన సంస్కారాన్ని బయటపెట్టుకుంటోందని విమర్శించారు. నిజంగా చిత్తశుద్ధి ఉంటే, కాంగ్రెస్ పార్టీ లేవనెత్తిన 12 వైఫల్యాలపై చర్చకు రావాలని, పుండు మీద కారం చల్లే చేష్టలు మానుకోవాలని హితవు పలికారు. కేంద్ర ప్రభుత్వ పాలనపై షర్మిల ప్రశ్నల వర్షం కురిపించారు. "రైళ్లు, రహదారులు అని గొప్పలు చెప్పడం కాదు, నిత్యావసరాల ధరలు 300 శాతం ఎందుకు పెరిగాయో చెప్పాలి. అతిపెద్ద స్టార్టప్ దేశమని చెప్పుకోవడం కాదు, ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఎందుకు ఇవ్వలేకపోయారో సమాధానం చెప్పాలి. డీబీటీల గురించి కాదు, దేశవ్యాప్తంగా 28 సార్లు జరిగిన పేపర్ లీకుల గురించి మాట్లాడాలి. మహిళా సాధికారిత అని సమర్థించుకోవడం కాదు, ఏటా జరుగుతున్న 5 లక్షల అఘాయిత్యాలపై జవాబివ్వాలి" అని ఆమె నిలదీశారు. అంతేకాకుండా, దేశ ఆర్థిక పరిస్థితిపైనా షర్మిల తీవ్ర విమర్శలు చేశారు. "తెచ్చిన లక్షల కోట్ల అప్పులు ఎక్కడ ఖర్చు చేశారో శ్వేతపత్రం ఇవ్వాలి. దేశీయ ఆర్థిక వృద్ధి మెరుగ్గా ఉంటే, డాలర్‌తో రూపాయి విలువ రెండింతలు ఎందుకు పతనమైంది? పీఎం కిసాన్ నిధులతో రైతులను ఆదుకుంటే, ఏటా 12 వేల మంది రైతులు ఎందుకు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు?" అని ఆమె ప్రశ్నించారు. విభజన రాజకీయాల గురించి బీజేపీ మాట్లాడటం 'దెయ్యాలు వేదాలు వల్లించినట్టు' ఉందని షర్మిల ఎద్దేవా చేశారు. మతాల మధ్య చిచ్చు పెట్టి, ఓటు బ్యాంకు రాజకీయాలు చేసేది ఎవరో దేశ ప్రజలందరికీ తెలుసన్నారు. ఎన్నికల కమిషన్ వంటి రాజ్యాంగ సంస్థలను కీలుబొమ్మలుగా మార్చుకుని, ఓట్లు, సీట్ల చోరీకి పాల్పడుతున్నంత కాలం బీజేపీకి ప్రజాభిమానం లభించదని, వారికి దక్కేవి దొంగ సర్టిఫికెట్లు మాత్రమేనని ఆమె తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర అభివృద్ధికి కాంగ్రెస్ అంకితభావంతో ఉందని, ప్రజా ఉద్యమ గొంతుక తమదేనని షర్మిల స్పష్టం చేశారు.

# లక్షలాది మంది జీవితాలతో ఆడుకున్నారు.. డీఎస్సీ స్కామ్‌పై సీబీఐ దర్యాప్తు జరిపించాలి: వైఎస్ జగన్

"అబద్ధాలు, మోసం, దగా, వెన్నుపోటు, కుంభకోణాలకు చొక్కా, ప్యాంటు వేస్తే అది చంద్రబాబు అవుతారు" అని ఆయన విమర్శించారు. లక్షలాది మంది యువత ఆశలు, భవిష్యత్తు ముడిపడి ఉన్న డీఎస్సీ వంటి ప్రక్రియలో కూడా అవినీతి, అక్రమాలకు పాల్పడటం అత్యంత దారుణమని అన్నారు.

**'మేమూ బొద్దింకలమే.. జనరేషన్ జెడ్ చూస్తోంది'**

ప్రభుత్వం చేస్తున్న అక్రమాలను జనరేషన్ జెడ్ గమనిస్తోందని చంద్రబాబు గుర్తుంచుకోవాలని జగన్ హెచ్చరించారు. "చంద్రబాబూ గుర్తుంచుకో, ఇది జెన్ జెడ్. జెన్ ఆల్ఫా కూడా వస్తోంది. తప్పులు ఒప్పుకోకుండా ఇబ్బంది పెడితే బొద్దింకలు తిరగబడతాయి" అని వ్యాఖ్యానించారు. నీట్ పేపర్ లీక్ తర్వాత ఆన్‌లైన్‌లో మొదలైన 'జనతా కాక్రోచ్ పార్టీ' ఉద్యమం గురించి ప్రస్తావించగా, "ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మేం కూడా బొద్దింకలమే. యువతకు అన్యాయం జరిగితే వారు ఇలాంటి మార్గాలనే ఎంచుకుంటారు" అని జగన్ పేర్కొన్నారు.

**అక్రమాలపై జగన్ వివరణ**

డీఎస్సీ అక్రమాలపై జగన్ వివరంగా మాట్లాడుతూ.. 1995 నుంచి చంద్రబాబు పాలన లీకులు, అవినీతితోనే నిండిపోయిందన్నారు. ఈసారి డీఎస్సీ కన్వీనర్‌ను పక్కనపెట్టి, ప్రశ్నపత్రం రూపకల్పన, పరీక్షల నిర్వహణ బాధ్యతలను ఎస్‌సీఈఆర్‌టీ డైరెక్టర్‌కు అప్పగించారని, ఒకే అధికారి చేతిలో కీలక అధికారాలు కేంద్రీకరించి పారదర్శకతను దెబ్బతీశారని ఆరోపించారు. ప్రశ్నపత్రం ఎంతమంది చేతుల్లోకి వెళ్లింది, ఎంత డబ్బు చేతులు మారింది అనే విషయాలు థర్డ్ పార్టీ ఏజెన్సీ విచారణలోనే తేలుతాయన్నారు.

స్పోర్ట్స్ కోటాలో అక్రమాలు జరిగాయంటూ జగన్ ధ్వజమెత్తారు. "స్పోర్ట్స్ కోటా అభ్యర్థులకు అర్హత పరీక్ష రాయాల్సిన అవసరం లేదని, కేవలం పార్టిసిపేషన్ సర్టిఫికేట్ ఉంటే చాలని జీవోలు ఇచ్చి తమకు కావాల్సిన వారిని ఉద్యోగాల్లోకి తీసుకున్నారు. టీడీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు ఇచ్చిన కాలేజీ, యూనివర్సిటీ, జిల్లా స్థాయి పోటీల పార్టిసిపేషన్ సర్టిఫికేట్లతో ఉద్యోగాలు ఇచ్చారు. మరోవైపు, జాతీయ క్రీడల్లో బంగారు పతకాలు సాధించి ఇంటర్వ్యూలకు పిలిపించిన నిజమైన అభ్యర్థులకు ఉద్యోగాలు రాలేదు. మొత్తం 270 మంది అర్హత పరీక్ష రాయకుండానే స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు పొందారు" అని జగన్ వివరించారు.

**సీబీఐ విచారణే శరణ్యం**

తమ హయాంలో నోటిఫికేషన్ నుంచి నియామక పత్రాలు ఇచ్చే వరకు కేవలం నాలుగు నెలల్లో 1.30 లక్షల ఉద్యోగాలను ఎలాంటి లోపాలు లేకుండా భర్తీ చేశామని జగన్ గుర్తుచేశారు. డీఎస్సీ వ్యవహారంలో చంద్రబాబు, విద్యాశాఖ మంత్రిగా ఉన్న ఆయన కుమారుడు లోకేశ్ ముద్దాయిలని, వారే తీర్పు చెబితే న్యాయం జరగదని, అందుకే సీబీఐ విచారణ డిమాండ్ చేస్తున్నామని స్పష్టం చేశారు. జూన్ 12న తలపెట్టిన 'వెన్నుపోటుకు రెండేళ్లు' నిరసన కార్యక్రమంలో ఈ డీఎస్సీ అక్రమాల అంశాన్ని ప్రముఖంగా ప్రస్తావించాలని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

# రాజకీయ ప్రయోజనాల కోసమే భాజపాపై ప్రతిపక్షాల విమర్శలు

ఉద్దేశమని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా ఎదుగుతుండటంతో ప్రజలు భాజపాను విశ్వసిస్తున్నారని పేర్కొన్నారు. బీఆర్‌ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు రైతులు, విద్యార్థులు, ఉద్యోగులతో పాటు అన్ని వర్గాలను మోసం చేశాయని ఆరోపించారు. ఓటర్ల జాబితా ప్రక్షాళన కోసమే ఎస్‌ఐఆర్ ప్రక్రియను నిర్వహిస్తున్నట్లు మెదక్ ఎంపీ రఘునందన్‌రావు తెలిపారు. దీనిని రాజకీయ కోణంలో చూడకుండా ప్రజల్లో ఉన్న అపోహలు తొలగించాలని సూచించారు. ఎస్‌ఐఆర్ అమలులో ప్రభుత్వం పూర్తిస్థాయి పారదర్శకత పాటించాలని డిమాండ్ చేశారు.

# నిరుద్యోగం, పేపర్ లీక్‌లపై కాంగ్రెస్ పోరుబాట.. నెలాఖరు నుంచి దేశవ్యాప్త ఆందోళనలు

ఈ కార్యక్రమాలు రెండు నుంచి మూడు నెలలపాటు కొనసాగే అవకాశం ఉందని తెలిపారు. దేశంలోని అన్ని రాష్ట్రాల కాంగ్రెస్ అధ్యక్షులు, ఇన్‌ఛార్జ్‌లు, ప్రధాన కార్యదర్శులతో జరిగిన సమావేశంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై చర్చించారు. నిరుద్యోగం పెరగడం, వరుసగా పేపర్ లీక్‌లు జరగడం, నిత్యావసర వస్తువుల ధరలు భారీగా పెరగడం వంటి అంశాలు ప్రధానంగా చర్చకు వచ్చాయని వేణుగోపాల్ చెప్పారు. ప్రజలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కాంగ్రెస్ ఆరోపించింది. పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ ధరలు పెరుగుతూనే ఉన్నాయని విమర్శించింది. మరోవైపు ఉద్యోగావకాశాలు తగ్గిపోవడంతో యువత భవిష్యత్తుపై ఆందోళన చెందుతోందని పేర్కొంది. చిన్న, మధ్య తరహా పరిశ్రమల పరిస్థితి కూడా దెబ్బతిందని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ ఆర్థిక విధానాల వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. ఈ అంశాలన్నింటినీ ప్రజల్లోకి తీసుకెళ్లాలని సమావేశంలో నిర్ణయించినట్లు తెలిపారు. అలాగే మధ్యప్రదేశ్ రాజ్యసభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణ అంశంపైనా సమావేశంలో చర్చ జరిగింది. ఈ వ్యవహారంపై న్యాయపరంగా, రాజకీయంగా పోరాడాలని పార్టీ నిర్ణయించినట్లు వేణుగోపాల్ వెల్లడించారు.

# మున్నం నాగేశ్వరరెడ్డి పార్థవదేహానికి ఘన నివాళులు

**(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, జూన్ 11)**

చిన్నగంజాం మండల వైసీపీ కన్వీనర్, మాజీ సర్పంచ్ మున్నం నాగేశ్వరరెడ్డి బుధవారం గుండెపోటుతో మృతి చెందారు. ఆయన పార్థవదేహానికి గురువారం మాజీ మంత్రి, బాపట్ల జిల్లా వైఎస్‌ఆర్సిపి అధ్యక్షులు, సంతనూతలపాడు నియోజకవర్గ వైసీపీ ఇంచార్జ్ డాక్టర్ మేరుగు నాగార్జున, పర్చూరు వైసీపీ ఇంచార్జి గాదె మధుసూదన్‌రెడ్డి, బాపట్ల పార్లమెంట్ పరిశీలకులు బత్తుల బ్రహ్మానంద రెడ్డి, మద్దిపాడు మాజీ ఎఎంసి చైర్మన్ ఇనగంటి పిచ్చిరెడ్డి, మద్దిపాడు ఎంపీపీ వాకా అరుణా కోటిరెడ్డిలు పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి సంతాపం తెలియజేశారు. మండల కన్వీనర్‌గా నాగేశ్వరరెడ్డి చేసిన సేవలు మరువలేమన్నారు. ఆయన మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తున్నట్లు చెప్పారు. అనంతరం కుటుంబ సభ్యులను కలిసి మనోధైర్యం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు, నాగేశ్వరరెడ్డి అభిమానులు, గ్రామస్తులు వేలాదిగా పాల్గొన్నారు.







# మార్కాపురం మున్సిపల్ డీఈగా హసీనా బేగం

**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జూన్ 11)**

మార్కాపురం మున్సిపాల్ డీఈగా హసీనా బేగం నియమితులయ్యారు. గతంలో ఇక్కడ డీఈ సుభాని సుదీర్ఘకాలం పనిచేశారు. ఆయన బదిలీ కావడంతో కొన్ని నెలలుగా ఈ పోస్టు ఖాళీగా ఉంది. మధ్యలో డీఈ శ్రీనివాసులు బాధ్యతలు స్వీకరించి కొన్ని రోజుల తర్వాత సెలవు పెట్టి వెళ్లారు. ఆ తర్వాత ఎవరూ రాలేదు. ఇవాళ నూతన డీఈగా హసీనా బేగం బాధ్యతలు స్వీకరించారు.



ప్రకాశం



మార్కాపురం



బాపట్ల


షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
12.06.26 శుక్రవారం




4

**పెట్టా నీకు కుంకుమ బొట్టు.. అమ్మవారికి దండం పెట్టు..**



4

**శ్రీ విష్ణు చతుర్విక వెంచర్ ఆవరణలో రవి ప్రియా గ్రూప్ రాడిసన్ హోటల్ నిర్మాణం**

# పోలీస్ శాఖలో తీవ్ర విషాదం



### డీఎస్పీ వేలమూరి శ్రీరామ్ కన్నుమూత

### శ్రీరామ్‌కు నివాళులర్పించిన పోలీసు ఉన్నతాధికారులు, రాజకీయ నాయకులు



**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జూన్ 11)**

ప్రకాశం జిల్లా పోలీస్ శాఖలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. ఇంటలిజెన్స్ డీఎస్పీగా విధులు నిర్వహిస్తున్న వేలమూరి శ్రీరామ్ గురువారం తెల్లవారుజామున కన్నుమూశారు. తెల్లవారుజామున సుమారు 1.30 గంటల సమయంలో ఒంగోలులోని కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆయన తుదిశ్వాస విడిచారు. కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న శ్రీరామ్ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్నారు. అయితే ఆరోగ్య పరిస్థితి విషమించడంతో బుధవారం తెల్లవారుజామున స్వర్గస్తులయ్యారు.

**పోలీస్ శాఖలో విశిష్ట సేవలు :** డీఎస్పీ వేలమూరి శ్రీరామ్ తన సర్వీసులో ఎంతో నిబద్ధతతో పనిచేశారు. శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణలో ఆయన చూపిన చొరవ ప్రశంసనీయం. సామాన్య ప్రజల సమస్యలను ఓపిగ్గా విని పరిష్కరించే అధికారిగా ఆయనకు మంచి పేరు ఉంది. విధి నిర్వహణలో కఠినంగా ఉంటూనే మానవతా దృక్పథంతో వ్యవహరించేవారని తోటి అధికారులు గుర్తుచేసుకుంటున్నారు.

**పోలీస్ శాఖ, ప్రజాప్రతినిధుల సంతాపం :** డీఎస్పీ శ్రీరామ్ మృతి వార్త తెలుసుకున్న జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు, సిబ్బంది తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. పలువురు పోలీస్ అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఆయన మృతికి సంతాపం తెలిపారు. పోలీస్ శాఖ ఒక మంచి అధికారిని కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన పార్థివదేహాన్ని అధికారిక లాంఛనాలతో ▶ 4లో...



# ఎన్నికల హామీని నెరవేర్చిన మంత్రి "గొట్టిపాటి"

### రూ.6 కోట్లతో కొప్పెరపాడు నుంచి జమ్మలమడకకు బీటీ రోడ్డు

### ఆర్డీఎస్ఎస్‌తో మెరుగైన విద్యుత్ సరఫరా వ్యవస్థ

### అర్హులందరికీ సూర్యఘర్ సోలార్ యూనిట్లు

### ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్

**(షణ్ముఖ వెలుగు, అద్దంకి, జూన్ 11)**

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నెరవేర్చుతూ కొప్పెరపాడు నుంచి కొత్తూరు, వెలమవారిపాలెం మీదుగా జమ్మలమడక వరకు రూ.6 కోట్ల వ్యయంతో నిర్మించిన బీటీ రోడ్డును ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ గురువారం ప్రారంభించారు. గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అద్దంకి నియోజకవర్గ పర్యటనలో భాగంగా కొత్తూరు గ్రామంలో రూ.40 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీ కాలువలను కూడా ప్రజలకు అంకితం చేశారు. అనంతరం బల్లికురవ మండలం వెలమవారిపాలెం పంచాయతీ పరిధిలోని జమ్మలమడక,

4



# సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన యువ నేత కందుల విగ్నేష్‌రెడ్డి

**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జూన్ 11)**

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కుమారుడు విగ్నేష్‌రెడ్డి మార్కాపురం పట్టణంలోని 20 మంది సీఎం సహాయనిధి లబ్ధిదారులకు స్వయంగా వారి ఇంటికి వెళ్లి లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. సీఎం సహాయనిధి పొందినవారిలో బొమ్మిరెడ్డి వెంకటరెడ్డికి రూ.80 వేలు, అంగం భూలక్ష్మికి రూ.68,251, పువ్వాడ సరస్వతికి రూ.59,800, దేవిరెడ్డి సుబ్బమ్మకి రూ.63,784, గోగులమూడి నాగేంద్ర బాబుకి రూ.40,700, కళ్ల మంచాల పరిమిలకి రూ.55,073, పాలిశెట్టి రవికుమార్‌కి రూ.1,36,364, మద్దిశెట్టి మురళీకృష్ణకి రూ.55,795, షేక్ వెంకట కృష్ణకి రూ.90,101, వంకేశ్వరం చెన్నమ్మకి రూ.50,153, వంకేశ్వరం చెన్నమ్మకి రూ.43,214, జమ్ములమూడి రమాదేవికి రూ.54,055, మద్దిరెడ్డి లక్ష్మీదేవికి రూ.62,266, అన్న వరలక్ష్మికి రూ.75,700, ఇమ్మడి మల్లికార్జునకి (తరువాయి 4లో...)

# 'రెండేళ్ల నమ్మకం' సభను విజయవంతం చేద్దాం

## భారీ జనసమీకరణకు శ్రేణులు సన్నద్ధం కావాలి

### ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

4



### తిరుపతి సభ ఏర్పాట్లపై సమీక్ష

### నాయకులు, కార్యకర్తలకు ఎమ్మెల్యే దిశానిర్దేశం

**(షణ్ముఖ వెలుగు, పర్చూరు, జూన్ 11)**

కేంద్రంలోని ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం, రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వాల రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నెల 12న తిరుపతిలో నిర్వహించనున్న 'రెండేళ్ల నమ్మకం' బహిరంగ సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే, సభ అబ్జర్వర్ ఏలూరి సాంబశివరావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సభ విజయవంతానికి భారీ ఏర్పాట్లు చేస్తున్న నేపథ్యంలో గురువారం సభా ప్రాంగణాన్ని పరిశీలించి



# పోలీస్ శాఖలో తీవ్ర విషాదం










అంత్యక్రియలు నిర్వహించారు. డీఎస్పీ వేలమూరి శ్రీరామ్ ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నామన్నారు. నివాళులర్పించిన వారిలో సంతనూతలపాడు ఎమ్మెల్యే బి ఎన్ విజయ్‌కుమార్, మాజీ సీనియర్ ఎమ్మెల్యే కేపీ కొండారెడ్డి, కరణం బలరామకృష్ణమూర్తి, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొని ఆయన భౌతిక కాయానికి ఘనంగా నివాళులర్పించారు.

### శ్రీరామ్‌కు నివాళులర్పించిన ఇంటలిజెన్స్ డిజి మహేష్ చంద్ర లడ్హా

డిఎస్పీ వేలమూరి శ్రీరామ్ మృతి పట్ల ఇంటలిజెన్స్ డిజి మహేష్ చంద్ర లడ్హా ప్రగాఢ సంతాపం తెలియజేసి, నివాళులర్పించారు. డిఎస్పీ కుటుంబాన్ని ఓదార్చి, వారికి మనోధైర్యాన్ని నింపి ప్రగాఢ సానుభూతి పోలీస్ అధికారులు తెలిపారు. డిఎస్పీ కుటుంబానికి పోలీస్ శాఖ అన్నివిధాలుగా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. డీఎస్పీ శ్రీరామ్ పార్థివ దేహాన్ని ఒంగోలులోని మంగమూరు రోడ్డులో గాయత్రి దేవి ఆలయానికి ఎదురు స్ట్రీట్ నందు గల లేక్ వ్యూ అపార్ట్‌మెంట్ లో ఉంచగా ఇంటిలిజెన్స్ డిజి మహేష్ చంద్ర లడ్హా , జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు, ఇంటెలిజెన్స్ ఎస్పీలు రామ్మోహన్‌రావు, లావణ్య లక్ష్మి, రమాదేవి, అడిషనల్ ఎస్పీ ఖాదర్ బాషా, పోలీసు అధికారులు డీఎస్పీ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి సంతాపం తెలియజేశారు. డీఎస్పీ మరణం ఎంతో బాధాకరమని తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతి చెందిన డీఎస్పీ కుటుంబ సభ్యులను పోలీసు అధికారులు ఓదార్చి, వారికి మనోధైర్యం నింపుతూ ప్రగాఢ సానుభూతి తెలిపారు. మరణించిన డీఎస్పీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి పోలీసుశాఖ అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

## సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన యువ నేత కందుల విగ్నేష్‌రెడ్డి






రూ.72,254, మర్రి వెంకటరమణకి రూ.2,44,274, తరిగొప్పుల నాగలోహితకి రూ.33,135, మాదాసు మనిషాకి రూ.20,460, షేక్ మర్యామ్‌బి కి రూ.81,258, బత్తుల వెంకటేశ్వరరెడ్డికి రూ.67,541లు వెరసి రూ.14,54,178ల చెక్కులను వారి నివాస గృహాలకు వెళ్ళి మరీ అందజేశారు.

## ఎన్నికల హామీని నెరవేర్చిన మంత్రి “గొట్టిపాటి”




కొత్త జమ్మలమడక ఎస్సీ కాలనీల్లో పీఎం సూర్యఘర్ పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మూడు గ్రామాల్లో ఇప్పటికే సుమారు 200 మందికి పీఎం సూర్యఘర్ ద్వారా ఉచితంగా రూఫ్‌టాప్ సోలార్ యూనిట్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సోలార్ యూనిట్ల ప్రయోజనాలను చూసి మరిన్ని కుటుంబాలు ముందుకు వస్తున్నాయని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సోలార్ యూనిట్లు అందజేస్తామని హామీ ఇచ్చారు. పునరుత్పాదక విద్యుత్ వినియోగం వల్ల ప్రజలకే కాకుండా రాష్ట్రానికీ ప్రయోజనం చేకూరుతుందని చెప్పారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం సంక్షేమంతో పాటు మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తోందన్నారు. వెలమవారిపాలెం, పెద్ద జమ్మలమడక, కొత్తూరు గ్రామాల్లో ఆర్డీఎస్ఎస్ నిధులతో రూ.2.33 కోట్ల వ్యయంతో 752 కొత్త విద్యుత్ స్తంభాలు, ఏడు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. దీంతో విద్యుత్ అంతరాయాలు, లో వోల్టేజ్ సమస్యలు గణనీయంగా తగ్గుతాయని తెలిపారు. కార్యక్రమం అనంతరం నిర్వహించిన గ్రీవెన్స్‌లో ప్రజల నుంచి వినతులు స్వీకరించిన మంత్రి, సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ‘రెండేళ్ల నమ్మకం’ సభను విజయవంతం చేద్దాం

ఏర్పాట్లపై సమగ్ర సమీక్ష నిర్వహించారు.

### సభ విజయవంతానికి భారీ ఏర్పాట్లు...

సభా వేదిక, ప్రజల కూర్చునే ప్రాంతాలు, వాహనాల పార్కింగ్, తాగునీరు, విద్యుత్, భద్రత, రాకపోకల ఏర్పాట్లను ఏలూరి పరిశీలించారు. సభకు లక్షలాది మంది హాజరయ్యే అవకాశం ఉన్నందున ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని స్థానిక నాయకులకు సూచించారు.

### ప్రాంగణంలో ఏర్పాట్లపై ఏలూరి సమీక్ష...

సభ నిర్వహణకు సంబంధించిన ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన ఏలూరి, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. రవాణా, ట్రాఫిక్ నిర్వహణ, తాగునీటి సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు.

### శ్రేణులకు దిశానిర్దేశం...

ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలతో సమావేశమైన ఏలూరి సాంబశివరావు, సభను విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ప్రభుత్వాల రెండేళ్ల పాలనలో సాధించిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే వేదికగా ఈ సభ నిలవాలని అన్నారు.ప్రతి గ్రామం, ప్రతి మండలం నుంచి భారీగా ప్రజలు తరలివచ్చేలా కార్యాచరణ చేపట్టాలని సూచించారు. పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేసి సభను చారిత్రాత్మక విజయంగా నిలపాలని పిలుపునిచ్చారు.

### రెండేళ్ల పాలన విజయాలే సభ అజెండా...

ఎన్డీఏ ప్రభుత్వాల రెండేళ్ల పాలనలో అమలైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించడం, భవిష్యత్ కార్యాచరణను ప్రజల ముందుంచడమే ఈ సభ ప్రధాన ఉద్దేశమని నాయకులు పేర్కొన్నారు.

### తిరుపతిలో ఎన్డీఏ శక్తి ప్రదర్శనకు సన్నాహాలు...

రాష్ట్రవ్యాప్తంగా పార్టీ శ్రేణులు, అభిమానులు, ప్రజలు హాజరుకానున్న ఈ సభ ఎన్డీఏ కూటమి బలాన్ని చాటిచెప్పే వేదికగా నిలవనుందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. ఇప్పటికే క్షేత్రస్థాయిలో ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. సభ ఏర్పాట్ల పరిశీలనలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, తిరుపతి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, ఏపీ మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, నెల్లూరు యువనేత కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. సభను విజయవంతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలను ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సన్నద్ధం చేశారు.

## శ్రీ విష్ణు చతుర్విక వెంచర్ ఆవరణలో రవి ప్రియా గ్రూప్ రాడిసన్ హోటల్ నిర్మాణం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 11)



ప్రకాశం జిల్లా చదలవాడలోని శ్రీ విష్ణు చతుర్విక వెంచర్ ఆవరణలో రవి ప్రియా గ్రూప్, రాడిసన్ హోటల్ నిర్మించేందుకు గురువారం న్యూఢిల్లీలోని రాడిసన్ ప్రధాన కార్యాలయంలో అవగాహనా ఒప్పందం జరిగింది. ఈ కార్యక్రమంలో రవి ప్రియా గ్రూప్ సంస్థల అధినేత కంది రవిశంకర్, రాడిసన్ హోటల్స్ ఎండీ సీపీఓ సౌత్ ఆసియ నిఖిల్ శర్మ, వైస్ ప్రెసిడెంట్ సౌత్ ఆసియా దేవాశిష్ శ్రీవాత్సవ సమక్షంలో జరిగింది.




## పెట్టా నీకు కుంకుమ బొట్టు.. అమ్మవారికి దండం పెట్టు..

ఈ దృశ్యం ఒంగోలులోని అంకమ్మతల్లి గుడి వద్ద చిన్నారులు చిన్న కుక్క పిల్లలకు బొట్లు పెట్టి సరదాగా వాటితో గడుపుతున్న దృశ్యాన్ని షణ్ముఖ వెలుగు స్టాఫ్ ఫోటోగ్రాఫర్ ఉబ్బా అశోక్ తన కెమరాలో బంధించారు....



# ఘనంగా ప్రారంభమైన
# అకడమిక్, ప్రొఫెషనల్ లెర్నింగ్ సెమినార్ హాల్

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 11)**

ఒంగోలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి, ప్రభుత్వ వైద్య కళాశాలలోని ఆర్థోపెడిక్స్ విభాగంలో నూతనంగా ఏర్పాటు చేసిన అత్యాధునిక "అకడమిక్, ప్రొఫెషనల్ లెర్నింగ్ సెమినార్ హాల్" ఘనంగా ప్రారంభమైంది. రిబ్బన్ కత్తిరించి ఈ నూతన సెమినార్ హాల్‌ను సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్ మాణిక్యరావు, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీవాణి అధికారికంగా ప్రారంభించారు. వైద్య విద్యార్థులు, హౌస్‌సర్జన్లు, పీజీ విద్యార్థులు, వైద్యుల నిరంతర విద్యాభ్యాసానికి, క్లినికల్ చర్చలకు ఈ హాల్ ఎంతగానో ఉపయోగపడనుంది. సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్ మాణిక్యరావు మాట్లాడుతూ ఆర్థోపెడిక్ హెచ్ఓడి డాక్టర్ మస్తాన్ బాషా నేతృత్వంలో ఈ విభాగం తీసుకున్న చొరవ ఎంతో అభినందనీయమన్నారు. ఇలాంటి ఆధునిక వసతులు ఉండటం వల్ల ప్రతిరోజూ అకడమిక్ సెషన్లు, క్లినికల్ డిస్కషన్లు, నాలెడ్జ్ షేరింగ్ ప్రోగ్రామ్స్ నిర్వహించుకోవడానికి వీలవుతుందన్నారు. ఆసుపత్రిలోని మిగతా విభాగాలు కూడా ఇదే తరహాలో ముందడుగు వేసి, బోధనా ప్రమాణాలను, రోగులకు అందించే వైద్య సేవలను మరింత బలోపేతం చేయాలన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీవాణి మాట్లాడుతూ వైద్య విద్యార్థులకు, ఇంటర్న్‌లకు, పీజీ విద్యార్థులకు నిరంతర వైద్య విద్య, ప్రాక్టికల్ స్కిల్ డెవలప్‌మెంట్ కోసం ఒక ప్రత్యేకమైన లెర్నింగ్ స్పేస్‌ను రూపొందించినందుకు ఆర్థోపెడిక్స్ డిపార్ట్‌మెంట్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఇది వారి వృత్తిపరమైన నైపుణ్యాలను మరింత మెరుగుపరుస్తుందన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం సందర్భంగా పర్యావరణ పరిరక్షణను కాంక్షిస్తూ మొక్కలు నాటే (ప్లాంటేషన్) కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్థోపెడిక్స్ డిపార్ట్‌మెంట్ ప్రొఫెసర్ డాక్టర్ హెచ్ఓడి డాక్టర్ ఎస్కె మస్తాన్ బాషా, డిప్యూటీ సూపరింటెండెంట్లు డాక్టర్ తిరుపతిరెడ్డి, డాక్టర్ ప్రభాకర్, సిఎస్ఆర్ఎమ్ఓ డాక్టర్ మాధవి లత, నర్సింగ్ సూపరింటెండెంట్ ధనలక్ష్మి, ఆర్థోపెడిక్స్ విభాగం వైద్యులు అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సంధ్య, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కిరణ్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రవి కుమార్, రాఘవేంద్ర, అబ్దుల్, కాలం ఆంజనేయులు, డాక్టర్ అనూష, డాక్టర్ ప్రియా, పీజీ విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.





# యాదవుల పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

## బీసీ రక్షణ చట్టాన్ని వెంటనే అమలు చేయాలి

### ప్రకాశం జిల్లా యాదవ జేఏసీ అధ్యక్షుడు చిరుమామిళ్ల గోపికృష్ణ యాదవ్, 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర కన్వీనర్ మిరియం శ్రీనివాసులు డిమాండ్





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 11)**

ఇటీవల ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం ఈదుమూడి గ్రామంలో యాదవ సామాజిక వర్గానికి చెందిన గొర్రెల కాపరులపై జరిగిన దాడి ఘటనను ప్రకాశం జిల్లా యాదవ జేఏసీ తీవ్రంగా ఖండిస్తోంది. తమ జీవనోపాధి కోసం శ్రమిస్తున్న నిరుపేద పశుపోషకులపై దౌర్జన్యానికి పాల్పడటం అత్యంత అమానుషమైన చర్య అని జేఏసీ అధ్యక్షుడు చిరుమామిళ్ల గోపికృష్ణ యాదవ్ పేర్కొన్నారు. రాష్ట్రంలో యాదవులు, ఇతర బీసీ వర్గాల పై దాడులు, అవమానాలు, వేధింపులు నిరంతరం ఏదో ఒక చోట జరుగుతూనే ఉండటం ఆందోళన కలిగించే అంశమన్నారు. ఇటువంటి ఘటనలు బీసీ వర్గాల్లో అభద్రతా భావాన్ని పెంచుతున్నాయని, బీసీలకు భద్రత లేని కారణంగానే నిందితులు చట్టాన్ని లెక్కచేయకుండా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తూ, ఒక వర్గాన్ని లక్ష్యంగా చేసుకుని భయభ్రాంతులకు గురిచేసే ఇటువంటి చర్యలను ఏమాత్రం సహించబోమని ఆయన హెచ్చరించారు. దాడికి పాల్పడిన వారెవ్వరైనా సరే, వారి రాజకీయ నేపథ్యం లేదా ఆర్థిక పలుకుబడి చూడకుండా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మిరియం శ్రీనివాసులు మాట్లాడుతూ గొర్రెల కాపరులపై దాడి చేయడం అంటే యాదవ సమాజం ఆత్మగౌరవం పై దాడి చేసినట్లే. ఈ ఘటనపై పోలీసులు వెంటనే స్పందించి, నిందితులను అరెస్టు చేసి కఠినమైన సెక్షన్ల కింద కేసులు నమోదు చేయాలి. బాధిత కుటుంబాలకు పూర్తి రక్షణ కల్పించాలి. ప్రభుత్వం ఈ విషయాన్ని తేలికగా తీసుకుంటే రాష్ట్రవ్యాప్తంగా యాదవ సంఘాలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టాల్సి వస్తుంది ఐఓఅని మిరియం శ్రీనివాసులు హెచ్చరించారు. అదేవిధంగా, రాష్ట్రంలో బీసీలు, యాదవుల పై జరుగుతున్న దాడులను అరికట్టాలంటే ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు వెంటనే "బీసీ రక్షణ చట్టం" ను వెంటనే తీసుకురావాలని గోపికృష్ణ యాదవ్ డిమాండ్ చేశారు. బీసీల ప్రాణ, ఆస్తి, ఆత్మగౌరవాలకు చట్టబద్ధమైన రక్షణ కల్పించేలా ప్రత్యేక నిబంధనలతో ఈ చట్టాన్ని అమలు చేయాలని కోరారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బీసీ రక్షణ చట్టాన్ని వెంటనే తీసుకువచ్చి, బీసీలపై దాడులకు పాల్పడే వారి పై కఠిన చర్యలు తీసుకునే విధంగా ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటుఐఓ చేయాలి. బీసీలకు న్యాయం జరిగే వరకు మా పోరాటం ఆగదు. ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా బీసీ సంఘాలతో కలిసి ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తాం అని ఆయన స్పష్టం చేశారు. సామాజిక సామరస్యాన్ని దెబ్బతీసే ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని, బాధితులకు న్యాయం జరిగే వరకు ప్రకాశం జిల్లా యాదవ జేఏసీ, 139 బీసీ కులాల జేఏసీ తమ పోరాటాన్ని కొనసాగిస్తాయని వారు తెలిపారు.

# గురవాజిపేట అంగన్వాడీ కేంద్రం నందు అంగన్వాడీ పిలుస్తుంది





**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జూన్ 11)**

కనిగిరి మండలం గురవాజిపేట అంగన్వాడీ కేంద్రం నందు "అంగన్వాడీ పిలుస్తుంది" అవగాహన కార్యక్రమాన్ని ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎం వి ఎస్. పార్వతి ఆధ్వర్యంలో నిర్వహించడ మైనది. కిశోర బాలికలు, తల్లులను ఉద్దేశించి పార్వతి మాట్లాడుతూ మూడు సంవత్సరములు నిండిన పిల్లలను అమ్మ ఒడిలాంటి అంగన్వాడీ కేంద్రానికి పంపాలని, వారికి శిక్షణ పొందిన అంగన్వాడీ టీచర్లు ఆట పాటలు, సృజనాత్మక కార్యక్రమాల ద్వారా పూర్వ ప్రాథమిక విద్యను టీఎల్ఎం ద్వారా బోధిస్తున్నారని, వారికి పోషకాహారంతో పాటు పిల్లల ఆరోగ్య స్థితిని కొత్తగా ప్రవేశపెట్టిన నవ చేతన యాప్ ద్వారా తెలుసుకోవడం ద్వారా ఆరోగ్యం,భద్రత ఉంటుందని ప్రత్యక్షంగా వారికి చూపిస్తూ అవగాహన కలిగించడమైనది. బాలికలందరినీ ఉన్నత విద్య వరకు చదివించాలని బాల్యవివాహాలు చేయవద్దని ప్రతిజ్ఞ చేయించిరి. తదుపరి గ్రామములో "అంగన్వాడీ పిలుస్తోంది" అవగాహన ర్యాలీని నిర్వహించిరి. తర్వాత గ్రామంలో మూడు సంవత్సరముల నిండిన పిల్లల ఇంటికి వెళ్లి తల్లులకు అంగన్వాడి సేవలను గురించి వివరించడమైనది. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు ఎస్ కుమారి, బాలనాగమ్మ, నాగమల్లేశ్వరి, వెంకట లక్ష్మమ్మ, ఝాన్సీరాణి, సహాయకురాలు శాంతి, సృజన గ్రామంలో కిశోర బాలికలు, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

# గుర్రం ప్రసాద్‌కు పిహెచ్‌డి పట్టా ప్రధానం



**(షణ్ముఖ వెలుగు, త్రిపురాంతకం, జూన్ 11)**

మండలంలోని మెడపి గ్రామ చెందిన గుర్రం రమణయ్య, శివమ్మ ల కుమారుడు అయిన గుర్రం ప్రసాద్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో పిహెచ్‌డి పట్టా అందుకున్నారు. ప్రొఫెసర్ డాక్టర్ జి కార్తీక్ పర్యవేక్షణలో "ఎన్ అడాప్టీవ్ ఆటోమేటెడ్ క్లౌడ్ సెక్యూరిటీ ఫ్రేంవర్క్ ఫర్ రెసిలియెంట్ కంటైనర్ ఆర్కెస్ట్రేషన్" అంశం పై రీసెర్చ్ చేసి అన్నామలై యూనివర్సిటీ నుంచి పిహెచ్‌ఏ సాధించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ కార్తీక్‌కు, అన్నామలై యూనివర్సిటీ ఎక్స్టెర్నల్ ఎగ్జామినర్, ప్రొఫెసర్ అండ్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్, సిఎస్ఈ గవర్నమెంట్ ఇంజనీరింగ్ కాలేజీ తిరునల్వేలి డాక్టర్ జి తమిళ్ పావై, డాక్టర్ ఎం కలైసెల్వి గీత ప్రొఫెసర్ అండ్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ సిఎస్ఈ అన్నామలై యూనివర్సిటీకి, అన్నామలై యూనివర్సిటీ యాజమాన్యానికి డాక్టర్ ప్రసాద్ కృతజ్ఞతలు తెలియచేశారు. గుర్రం ప్రసాద్ వివరాలు వెల్లడించి ఈ అవార్డ్ అందుకోవడం పై ఆనందం వ్యక్తం చేస్తూ, గుర్రం ప్రసాద్ తన తల్లి తండ్రులకు, భార్యకు, తమ్ముడుకు, ఇతర కుటుంబ సభ్యులకు, తనకు మార్గనిర్దేశం చేసిన డాక్టర్ జి కార్తీక్, యూనివర్సిటీ యాజమాన్యానికి, తనకు సహకరించిన మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. వీళ్ళది వ్యవసాయ ఆధారిత కుటుంబం. ఈ అవార్డు పొందడం పై కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. గుర్రం ప్రసాద్ హైదరాబాద్ వనస్థలిపురంలో నివాసం ఉంటూ శ్రీనిధి ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కాలేజీ ఘటకేసర్ నందు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ డిపార్ట్మెంట్‌లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్నారు.

# రెవిన్యూ సదస్సు సద్వినియోగం చేసుకోండి

(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, జూన్ 11)

కనిగిరి డివిజన్ స్థాయి రెవెన్యూ సదస్సు శుక్రవారం పామూరులో జరుగుతుందని, మండల ప్రజలు ఈ సదస్సును సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ ఓ ప్రకటనలో తెలిపారు. ఒక నెల ఒక నియోజకవర్గం నాలుగు పర్యటనలు కార్యక్రమంలో భాగంగా పామూరు శ్రీ పువ్వాడి రాధాకృష్ణ కన్వెన్షన్ హాల్లో జరిగే రెవిన్యూ సదస్సుకు మార్కాపురం జిల్లా కలెక్టర్ ఎం విజయ్ సునీత, జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు, కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భూ రికార్డుల సవరణలు, మ్యూటేషన్లు, జీరో ఖాతాలు, ఇతర ఖాతాలు, సర్వే సంబంధిత సమస్యలు, హద్దు వివాదాలు, దారి వివాదాలు, ఇతర రెవెన్యూ సమస్యల పై ప్రజల నుండి వినతులు స్వీకరించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. హనుమంతునిపాడు మండల ప్రజలందరూ తమ భూసంబంధిత సమస్యలకు సంబంధించిన పూర్తి ఆధార పత్రాలతో హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ





(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జూన్ 11)

భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నిర్వహించబడుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా కనిగిరి మండలానికి చెందిన బూత్ స్థాయి అధికారులు, సూపర్వైజర్లకు గురువారం మధ్యాహ్నం 3 గంటలకు కనిగిరి ఆర్డీవో కార్యాలయ సమావేశ మందిరంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ , తహశీల్దార్ టివి మారుతి కృష్ణ ప్రసాద్ అధ్యక్షత వహించగా మాస్టర్ ట్రైనర్లు పివి రమణారెడ్డి, వి ప్రవీణ్, ఎన్ చెన్న నారాయణ, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, ఇంటింటి సర్వే, ఓటర్ల ధృవీకరణ, ఎన్యూమరేషన్ ఫారమ్ల సేకరణ, క్లెయిమ్లు, అభ్యంతరాల స్వీకరణ తదితర అంశాలపై శిక్షణ అందించారు. ఈ సందర్భంగా ప్రతి బీఎల్ఓ కిట్, ఎన్యూమరేషన్ ఫారమ్లు, ఫారం 6, 7, 8 దరఖాస్తులను పంపిణీ చేశారు. ఎన్నికల జాబితా ఖచ్చితత్వాన్ని కాపాడేందుకు ప్రతి బీఎల్ఓ, సూపర్వైజర్ నిబద్ధతతో విధులు నిర్వహించాలని తహశీల్దార్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ కె రవి చంద్ర, ఇతర ఎన్నికల సిబ్బంది, బీఎల్ఓలు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# వసతిగృహాలలో దోమల నివారణ చర్యలు



(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, జూన్ 11)

మండల కేంద్రమైన తర్లుపాడులోని స్థానిక ఎస్సీ, బీసీ, వసతి గృహాలలో విద్యార్థులు దోమల బెడద నుండి తప్పించేందుకు జిల్లా మలేరియా విభాగం అధికారి డాక్టర్ కాటమల రాహుల్ స్వయంగా దగ్గర ఉండి ప్రతి రూమును పర్యవేక్షించి దోమల మందును పిచికారి చేపించడం జరిగింది. దీంతో ఈ ఏడాది వసతి గృహాల్లో చేరబోయే విద్యార్థులకు ముందు జాగ్రత్త చర్యగా ఎలాంటి వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు జిల్లా అధికార బృందం ముందుగానే అప్రమత్తంగా ఇలాంటి చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి కాటమల రాహుల్, వారి సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పునర్వినియోగం వినూత్న ప్రాజెక్టు ప్రారంభం




## స్వచ్ఛభారత్, స్వచ్ఛపాఠశాల స్వచ్ఛ పుస్తకం

(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, జూన్ 11)

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ యుద్ధ ప్రాతిపదికన రాష్ట్ర విద్యావ్యవస్థలలో చేపడుతున్న వినూత్న మార్పుల్లో భాగంగా రాష్ట్రంలో మొట్టమొదటి సారిగా త్రిబుల్ఆర్, వినూత్న ప్రాజెక్టును ప్రవేశపెట్టారు. అందులో భాగంగా తర్లుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం సుధాకర్ గురువారం ప్రారంభించారు. త్రిబుల్ ఆర్ అనగా, రెడ్యూస్, తగ్గించు, రివ్యూస్, తిరిగి ఉపయోగించు, ఈ బుక్, పునర్ పుస్తకం లేక స్వచ్ఛ పుస్తకం అనే నినాదంతో వినూత్న ప్రాజెక్టును ప్రవేశపెట్టారు. తగ్గించు, పునర్వినియోగం మీ అంశాన్ని వేదికగా తీసుకొని గత ఏడాది విద్యార్థులు ఉపయోగించిన నోటు పుస్తకాలలో మిగిలిన కాగితాలన్నింటిని జాగ్రత్తగా సేకరించి వాటిని బైండింగ్ రూపంలో ఏర్పర్చడం జరిగిందని, దీనినే రీబుక్ అనే నామకరణం చేసి వినూత్న రీతిలో నూతన విద్యా సంవత్సర కానుకగా పునర్వినియోగంలోనికి వచ్చే విధంగా, 2025, 2026 సంవత్సరాలలో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆర్థిక సహాయ సహకారాలతో ఈ ఏడాది ఏర్పాటు చేసిన ప్రాజెక్టు ద్వారా సుమారు 650 నోటు పుస్తకాలను తిరిగి విద్యార్థులకు అందజేయనున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉత్తోజు సుధాకర్ తెలియజేశారు. ఆంధ్ర రాష్ట్ర చరిత్రలో మొట్ట మొదటి సారిగా త్రిబుల్ఆర్ ప్రాజెక్టును ప్రవేశ పెట్టి వ్యర్థాలను అరికట్టి పర్యావరణ రహితంగా ఉండాలన్న లక్ష్యంతో రీ నోట్‌బుక్ విధానాన్ని ప్రవేశపెట్టారన్నారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని త్రిబుల్ ఆర్, వినూత్నంగా విద్యార్థిని, విద్యార్థులకు ఎక్కువగా ఉపయోగకరంగా ఉంటుందన్నారు. దీంతో పర్యావరణానికి మేలు కలిగిస్తుందని కూడా ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వినూత్న ప్రాజెక్ట్ విధానాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ల ప్రశంసలు వెల్లివిరిసాయి. అంతే కాక ఈ ప్రాజెక్టును నివేదిక రూపంలో రాష్ట్ర ప్రభుత్వానికి తెలియపరచి భవిష్యత్తు ప్రణాళికలను రూపొందించి తర్లుపాడులోని స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలను వేదికగా కొనసాగించనున్నట్లు ఆయన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.



# వేరుశెనగ పంట క్షేత్రాల సందర్శన రైతులకు నాణ్యమైన వ్యవసాయ సేవలు

(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, జూన్ 11)

చిన్నగంజాం మండలం నందు గురువారం బాపట్ల జిల్లా వ్యవసాయ అధికారి అద్దేపల్లి లక్ష్మి, చీరాల రూలర్ సహాయ వ్యవసాయ సంచాలకులు రత్న కుమారి, చిన్నగంజాం మండల వ్యవసాయ అధికారి ఆర్ చంద్రశేఖర్‌లు "కేథ్ బచావో అభియాన్" కార్యక్రమంలో భాగంగా చిన్నగంజాం మండలంలోని వేరుశెనగ పంట క్షేత్రాలను సందర్శించి రైతులతో ముఖాముఖి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వేరుశెనగ పంట యొక్క ప్రస్తుత స్థితి, మొలక శాతం, పంట ఎదుగుదల, కలుపు యాజమాన్యం, పోషక నిర్వహణ మరియు చీడపీడల నివారణ చర్యలపై రైతులకు పలు సూచనలు అందజేశారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా శాస్త్రీయ పద్ధతులను అనుసరించి పంట సాగు చేయడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని వివరించారు. అలాగే మట్టి పరీక్షల ఆధారంగా ఎరువుల వినియోగం చేపట్టాలని రైతులకు సూచించారు.

**ఎరువుల రిటైల్ డీలర్లతో సమావేశం..** అనంతరం ఎరువుల రిటైల్ డీలర్లతో సమావేశమై, రైతులకు అవసరమైన ఎరువులను సకాలంలో అందుబాటులో ఉంచడంతో పాటు ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అమ్మకాలు నిర్వహించాలని సూచించారు. ఎరువుల అమ్మకాల వివరాలను ఐఎఫ్ఎంఎస్, ఏపిఏఐఎంఎస్ వ్యవస్థలలో తప్పనిసరిగా సకాలంలో నమోదు చేయాలని, రికార్డుల నిర్వహణలో పూర్తి పారదర్శకత పాటించాలని ఆదేశించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఎరువుల సరఫరాను నిర్ధారించాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి అద్దేపల్లి లక్ష్మి, మాట్లాడుతూ, రైతులకు నాణ్యమైన వ్యవసాయ సేవలు అందించడం, సమతుల్య ఎరువుల వినియోగంపై అవగాహన కల్పించడం మరియు పంటల ఉత్పాదకత పెంపు కోసం వ్యవసాయ శాఖ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. కేథ్ బచావో అభియాన్ కార్యక్రమం ద్వారా రైతులలో శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులపై అవగాహన పెంపొందించడమే లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, విస్తరణ అధికారులు, ఎరువుల డీలర్లు, రైతులు పాల్గొన్నారు.






# హాస్టల్స్‌లో ఐఆర్ఎస్ స్ప్రేయింగ్ నిర్వహణ



(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, జూన్ 11)

మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, బిసి బాలికల హాస్టల్స్ రూంల నందు మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులను వ్యాప్తి చేసే దోమల నివారించడానికి ఇండోర్ రెసిడ్యుయల్ స్ప్రేయింగ్ (ఐఆర్ఎస్) పద్ధతిలో ఆల్ఫా సైపర్ మెత్రిన్ 5% ముందును గోడలపై పిచికారీ చేసినట్లు చిన్నగంజాం ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ పి సాయి శ్రీ చరణ్ తెలిపారు. ఇ సందర్భంగా అయిన మాట్లాడుతూ ఐఆర్ఎస్ పద్ధతిలో దోమల నివారణ ముందును గోడలపై పిచకారి చేయ్యటం వల్ల దోమలు ఆ గోడల పై వాలినప్పుడు విషానికి గురై చనిపోతాయిని విద్యార్థులు సురక్షితంగా వుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి సాయి శ్రీ చరణ్, సబ్ యూనిట్ ఆఫీసర్ పి శ్రీనివాసరావు, కాలేజీ ప్రిన్సిపాల్ ఎం సుమంగళి, హెల్త్ సూపర్వైజర్ చిరంజీవి, హెల్త్ అసిస్టెంట్ మురళి, తదితరులు పాల్గొన్నారు.

# కూటమి బహిరంగసభ ఏర్పాట్లలో కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జూన్ 11)

ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రెండేళ్లు విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా రెండేళ్ల నమ్మకం, అభివృద్ధి, సంక్షేమం పేరిట చంద్రగిరి నియోజకవర్గం దామినేడు వద్ద శుక్రవారం ఉదయం 10 గంటలకు భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా పార్టీ ఆదేశాలతో గురువారం దామినేడు వద్ద బహిరంగసభ ఏర్పాట్లను కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పర్యవేక్షించారు. అనంతరం పుంగనూరులో పార్టీ నియోజకవర్గ ఇన్ఛార్జి చల్లా రామచంద్రారెడ్డితో కలిసి పార్టీ ముఖ్య నేతలతో ఇంటూరి నాగేశ్వరరావు సమావేశమయ్యారు. బహిరంగ సభకు పుంగనూరు నియోజకవర్గం నుంచి పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లేలా నేతలతో చర్చించారు. పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల సభ్యులు, గ్రామస్థాయి నేతలు సమన్వయంతో పనిచేసి సభకు భారీగా తరలివచ్చేలా చూడాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావు సూచించారు.





# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు యంఏ షరీఫ్‌కు అధికారుల స్వాగతం



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జూన్ 11)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు యంఏ షరీఫ్ గురువారం మార్కాపురం పట్టణానికి విచ్చేసిన సందర్భంగా వెలిగొండ ప్రాజెక్టు ప్రభుత్వ అతిథి గృహం నందు ఆర్డీఓ శివ రామిరెడ్డి, తహశీల్దార్ చిరంజీవి సాదర స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ సయ్యద్ సాదిక్ ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ మిర్జా ఆబిద్ హుస్సేన్ బేగ్, తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీ బీకేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత స్కూల్ బ్యాగుల పంపిణీ







(షణ్ముఖ వెలుగు, పొదిలి, జూన్ 11)

విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పాటు అందించాలనే లక్ష్యంతో లక్ష్మీ బీకేఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, చైర్మన్ చాగంరెడ్డి బ్రహ్మ కొండారెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాల్లో ఉచిత స్కూల్ బ్యాగుల పంపిణీ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్నవరం, పోతవరం, అముదాలపల్లి, నిమ్మవరం, పొదిలి పట్టణం, తదితర గ్రామాలకు చెందిన విద్యార్థులకు ఉచితంగా స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ద్వారా వందలాది మంది విద్యార్థులు లబ్ధి పొందారు. ఈ సందర్భంగా చాగంరెడ్డి బ్రహ్మ కొండారెడ్డి మాట్లాడుతూ విద్య సమాజ అభివృద్ధికి మూలస్తంభమని, ప్రతి విద్యార్థికి అవసరమైన విద్యా సామగ్రి అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు మరింత ప్రోత్సాహం అందించేందుకు ఇలాంటి కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని తెలిపారు. ఈ సేవా కార్యక్రమాన్ని స్థానిక ప్రజలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అభినందిస్తూ చాగంరెడ్డి బ్రహ్మ కొండారెడ్డి, లక్ష్మీ బీకేఆర్ ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. విద్య, ఆరోగ్యం, సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా సమాజ అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తామని ఆయన తెలిపారు.



# కలెక్టర్‌ను కలిసిన మాజీ మంత్రి బాలినేని






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 11)

ప్రజా భూ సమస్యలపై గురువారం జిల్లా కలెక్టర్ పి రాజాబాబుని ఆయన చాంబర్ నందు కలిసిన మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసులురెడ్డి పలు సమస్యల పై కలెక్టర్‌తో చర్చించి అనంతరం మీడియాతో మాట్లాడారు. ప్రజలు భూమి విషయంలో తనకు తెలియపరచడం జరిగిందన్నారు. ప్రజలు భూ సమస్య పై ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కలెక్టర్ దృష్టికి కొన్ని విషయాలు తీసుకెళ్లానని తెలిపారు. కలెక్టర్ కూడా ఏ సమస్య ఉన్న పిజిఆర్ఎస్‌కు పంపిస్తే పరిష్కారమయ్యే విధంగా చర్యలు తీసుకుంటానని కలెక్టర్ చెప్పినట్టు బాలినేని తెలిపారు. తనకు రాజకీయాల్లో పదవులు లేకపోయినా పర్లేదు... తనను 5 సార్లు గెలిపించిన ప్రజలకు ఇబ్బంది కలగకూడదన్నారు. స్థలాల వల్ల ఇబ్బందులు లేకుండా ఎవరి భూమిలో వాళ్ళు ఉండాలన్నారు. ఎవరి స్థలాల్లో వాళ్ళు ఉంటూ ఇబ్బందులు లేకుండా ఉండాలనేది తన భావన అని పేర్కొన్నారు.




# కురిచేడు ఎస్ఐగా జి కోటయ్య

(షణ్ముఖ వెలుగు, కురిచేడు, జూన్ 11)

కురిచేడు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్‌పెక్టర్‌గా జి కోటయ్య గురువారం బాధ్యతలు స్వీకరించారు. మొన్నటి వరకు పిసిపల్లి ఎస్ఐగా పని చేసి విఆర్‌కు వెళ్ళారు. నిన్నటి వరకు విఆర్‌లో ఉన్న ఎస్ఐ జి కోటయ్య గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ప్రజలకు ఏ సమస్య వచ్చినా నేరుగా తనను కలవవచ్చన్నారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది ఆయనకు పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## వంగల శశిభూషణ్‌రెడ్డి జన్మదినం సందర్భంగా పండ్లు, బ్రెడ్ పంపిణీ





(షణ్ముఖ వెలుగు, బద్వేలు, జూన్ 11)

మార్క్‌ఫెడ్ డైరెక్టర్, రాష్ట్ర అధికార ప్రతినిధి వంగల శశిభూషణ్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని బద్వేల్ పట్టణంలోని సీమాంక్ హాస్పిటల్‌లో సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నపురెడ్డి అశోక్ కుమార్‌రెడ్డి, కొలిశెట్టి పవన్ కుమార్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీమాంక్ హాస్పిటల్ వైద్యులు పాల్గొని సేవా కార్యక్రమాన్ని అభినందించారు. అలాగే బిజివేముల భాస్కర్‌రెడ్డి, నాగిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, కాకర్ల రవిచంద్రరెడ్డి, ధర్మశెట్టి వెంకటసుబ్బయ్య, కటారి కిరణ్ కుమారి, తిరుపాల్, తిరుపతి, మురళి, చందు కుమార్‌రెడ్డి, మాధవరెడ్డి, పవన్ కుమార్‌రెడ్డి, తదితరులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. సమాజ సేవే లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.

## హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి ఇన్సురెన్సు చెక్కు అందించిన జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 11)

రహదారి ప్రమాదంలో మృతి చెందిన బాధిత పోలీస్ కుటుంబానికి గ్రూప్ పర్సనల్ యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్ చెక్కును గురువారం జిల్లా పోలీస్ క్యాంపు కార్యాలయంలో జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు అందజేశారు. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తూ ప్రమాదవశాత్తు 28.03.2026న మృతి చెందిన స్వర్గీయ జె వెంకట రమణయ్య, సతీమణి జె శ్రీలక్ష్మికి రూ.20,65,000 చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మృతి చెందిన పోలీసు సిబ్బంది కుటుంబ సభ్యుల యోగక్షేమాలు, పిల్లల చదువుల గురించి అడిగి తెలుసుకున్నారు. అంకిత భావంతో విధులు నిర్వహిస్తూ ప్రమాదవశాత్తు మృతి చెందడం బాధాకరమన్నారు. ఈ రోజు అందజేసిన ఆర్థిక సహాయం ద్వారా కుటుంబానికి కొంత భరోసా కలుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పోలీసు శాఖ పరంగా అందాల్సిన ఇతర ప్రయోజనాలు కూడా త్వరలోనే అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మృతి చెందిన సిబ్బంది కుటుంబ సభ్యులకు పోలీస్ శాఖ ఎల్లవేళలా అండగా ఉంటుందని, ఏదైనా సమస్య ఉన్న నేరుగా తనను కలవవచ్చునని వారి కుటుంబ సభ్యులకు జిల్ల ఎస్పీ భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ ఏఓ రామ్మోహన్‌రావు, డిపిఓ పి సూపరింటెండెంట్ యాస్మిన్ భాను, గ్రూప్ పర్సనల్ యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్ మేనేజర్ ఎస్ వి సుబ్బారావు, డీపీఓ సిబ్బంది ప్రవీణ్ పాల్గొన్నారు.

## మండల తహాశీల్దార్‌కు శుభాకాంక్షలు



(షణ్ముఖ వెలుగు, కొనకనమిట్ల, జూన్ 11)

కొనకనమెట్ల మండల నూతన తహసిల్దార్‌గా కిషోర్‌కుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి కామసాని రామిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించి ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డికి మంచి పేరు వచ్చేలా పని చేయాలని ఆకాంక్షించారు.

# గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బడి పిలుస్తోంది కార్యక్రమం

### బడి ఈడు పిల్లలందరూ బడిలోనే ఉండాలి డాక్టర్ ప్రవీణ్ కుమార్

(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జూన్ 11)

'బడి పిలుస్తోంది" కార్యక్రమంలో భాగంగా గురువారం కనిగిరి పట్టణ పరిధిలోని కాశిరెడ్డి కాలనీలో ఉన్న యానాది కుటుంబాలకు సమగ్ర శిక్ష అభియాన్, గుడ్ హెల్ప్ ఫౌండేషన్, ఆంధ్రప్రదేశ్ వెట్టి విమోచన కూటమి సంయుక్త ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గుడ్ హెల్ప్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ మంద్రు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ బడి ఈడు పిల్లలందరూ తప్పనిసరిగా పాఠశాలల్లోనే ఉండాలని విద్య ద్వారానే వారి భవిష్యత్తు బంగారు మయం అవుతుందని తెలిపారు. ప్రతి బాలబాలికలు విద్యను అభ్యసించడం ద్వారా బాల కార్మిక వ్యవస్థ, బాల్య వివాహాల వంటి సామాజిక దురాచారాలను సమూలంగా నిర్మూలించవచ్చని పేర్కొన్నారు. అదే విధంగా షెడ్యూల్డ్ ట్రైబ్ విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, విద్యా సదుపాయాల గురించి తల్లిదండ్రులకు, విద్యార్థులకు వివరించారు. పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించి వారి విద్యాభ్యాసానికి సహకరించాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్లు మంద్రు రమేష్ బాబు, నాగవేణి, జివస్ అండ్ జిడికె ఫౌండేషన్ కోఆర్డినేటర్ నవకుమార్, తల్లిదండ్రులు, బాలబాలికలు పాల్గొన్నారు.



## పేర్నమిట్ట నుండి ఎన్‌హెచ్5 (పెద కొత్తపల్లి) వరకు తారు రోడ్డుకు శంకుస్థాపన





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 11)

సంతనూతలపాడు మండలం పెర్నమిట్టలోని సుబ్బయ్య హై స్కూల్ గ్రౌండ్ దగ్గర పెర్నమిట్ట నుండి ఎన్‌హెచ్5 (పెద కొత్తపల్లి) వరకు రూ.4 కోట్లతో నూతనంగా నిర్మిస్తున్న తారు రోడ్డుకు సంతనూతలపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన మాట ప్రకారం పేర్నమిట్ట నుండి పెద్ద కొత్తపల్లి వరకు తారు రోడ్డు నిర్మిస్తామని చెప్పిన మాట ప్రకారం రోడ్డు వేస్తున్నామని తెలిపారు. ఈ రోడ్డు వలన రైతులు రాకపోకలు ఇబ్బందులు లేకుండా ఉంటాయన్నారు. రోడ్డు వేస్తున్నందుకు పేర్నమిట్ట, పెద్ద కొత్తపల్లి గ్రామ ప్రజలు ఎమ్మెల్యే విజయ్ కుమార్‌కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్అండ్‌బీ ఈఈ నాయక్, మద్దిపాడు మండల అధ్యక్షులు ఉప్పుగుండూరు నాగేశ్వరరావు, టిడిపి సీనియర్ నాయకులు పోతినేని శ్రీనివాసరావు (పియస్ఆర్), పేర్నమిట్ట, పెద్ద కొత్తపల్లి గ్రామ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పొదిలి నూతన మున్సిపల్ కమిషనర్‌గా ఆంజనేయులు

(షణ్ముఖ వెలుగు, పొదిలి, జూన్ 11)

పొదిలి మున్సిపాల్టీ నూతన కమిషనర్‌గా ఆంజనేయులు గురువారం బాధ్యతలు స్వీకరించారు. మార్కాపురం మున్సిపాల్టీ మేనేజర్‌గా పని చేస్తున్న ఆయనను పొదిలి మున్సిపాల్టీకి బదిలీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ తన పై ఎంతో నమ్మకంతో తనకు ఈ బాధ్యత అప్పగించిన ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సూచనలు, సలహాలు తీసుకుని మున్సిపాల్టీ అభివృద్ధి తన వంతు కృషి చేస్తానన్నారు. ప్రజలకు కూడా తనకు సహకరించాలని కోరారు. అనంతరం కార్యాలయంలోని ఇతర అధికారులు, సిబ్బంది ఆయనకు పూలమాలలు వేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.



On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com